

## విజయాల విజయదశమి

- నవదుర్గల విభిన్న రూపాల దర్శనం..
- రాక్షస సంహారానికి నిదర్శనంగా విజయదశమి
- తెలంగాణ పూల పండుగ బతుకమ్మ ముగింపు..

భూత్పూర్, అక్టోబర్ 11, ప్రభాతవార్త: విజయాలకు ప్రతీకగా విజయ దశమి పండుగ ఇతిహాసాలు, పురాణాలలో చెప్పబడుతుంది. చెడుపై మంచి విజయం సాధించిన రోజుగా విజయదశమిని చెబుతారు. మహిషాసురునిపై తొమ్మిది రోజులు తొమ్మిది రూపాలతో భీకర యుద్ధం చేసి విజయదశమి రోజున దుర్గాదేవి విజయం సాధించారు. విజయవాడలో వెలసిన దుర్గమాతను సేవించి అర్జునుడు ఇంద్రుని జయించి విజయుడయ్యాడు. ఉత్తర గోగ్రహణంలో గోవులను మళ్లించేందుకు విరాట రాజు కొలువులో అజ్ఞాతవాసం చేస్తున్న పాండవులు శమీ వృక్షంపై దాచిన ఆయుధాలను బయటకు తీసి రాక్షస క్షత్రియులైన కౌరవుల్ని ఓడించి విజయం సాధించారు. కనుకనే విజయదశమి రోజున శమివృక్షానికి ప్రత్యేక పూజలు చేసి శమి దళాలను పలువురికి పంచుతూ ఆనందంగా దసరా నిర్వహిస్తారు.


# మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట





### నాణ్యమైన విద్యనందించడమే

# మా ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే జనుంపల్లి అన్ని వదిలేసి జనం కోసం వచ్చాడు
- రాష్ట్ర ఆర్అండ్‌బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి
- బాలానగర్ మండలం పెద్దాయపల్లిలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవన నిర్మాణానికి శంకుస్థాపన
- పాల్గొన్న ఎమ్మెల్యేలు యెన్నం, అనిరుద్‌రెడ్డి



ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవన నిర్మాణానికి శంకుస్థాపన మంత్రి

**బాలానగర్, అక్టోబరు 11 ప్రభాతవార్త :** నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించడమే మా ప్రభుత్వ లక్ష్యమని, అందుకే కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ శంకుస్థాపన కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని తెలంగాణ రాష్ట్ర ఆర్అండ్‌బి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం ఈ మేరకు మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్ మండలం పెద్దాయపల్లి గ్రామ శివారులో సుమారు 18 ఎకరాల విస్తీర్ణంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాల శంకుస్థాపన కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డితో కలిసి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దేశంలో ఎక్కడలేని విధంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌కు కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఇంటిగ్రేటెడ్ పాఠశాలలో నాలుగో తరగతి నుంచి 12వ తరగతి వరకు విద్యాభ్యాసం కొనసాగుతుందని, కే క్యాంపస్‌లో ఉపాధ్యాయులకు, విద్యార్థినీ, విద్యార్థులకు వేర్వేరు భవనాలు ఉంటాయన్నారు. పదేళ్ల పాటు విద్యార్థులకు అన్ని వసతులు కల్పించడం జరిగిందని తెలిపారు. అన్ని వసతులు కల్పించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. మొత్తం 2లక్షల ప్రభుత్వ ఉద్యోగాలకు గాను 60 వేల ఉద్యోగాలను భర్తీ చేశామని, మరో లక్ష 30 వేల ఉద్యోగాలకు జాబ్ క్యాలెండర్‌ను అసెంబ్లీలో ప్రకటించడం జరిగిందని గుర్తు చేశారు. మిగతా నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే సంకల్పంతో స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణం కోసం స్వచ్ఛందంగా 66% టాటా కంపెనీ వాళ్లు వెచ్చిస్తున్నారని, మిగతా డబ్బును ప్రభుత్వం భరిస్తుందని తెలిపారు. కాంగ్రెస్ సర్కార్ వచ్చిన పది నెలలలో మూడు నెలలు ఎన్నికల కోడ్‌తోనే ముగిసిందని ఏడు నెలల ఎన్నికల కోడ్‌తోనే ముగిసిందని ఏడు నెలల కాలంలోనే ఇంత పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం గర్వంగా ఉందని అన్నారు. ఎమ్మెల్యే జనుంపల్లి అనిరుధ్‌రెడ్డి అన్ని వదిలేసి పేదల కోసం సేవచేయడానికి రాజకీయాల్లోకి వచ్చారని, అభివృద్ధి పనుల కోసం ప్రభుత్వంపైనే తిరగబడే నాయకుడని ప్రశంసించారు. ఎమ్మెల్యే జనుంపల్లి అనిరుధ్‌రెడ్డి ఎన్నికల సమయంలో పాదయాత్రలో పేద ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు కోటి రూపాయలు ఖర్చుపెట్టి ఉచితంగా షూ పంపిణీ చేశారని గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలలకు కరెంటు బిల్లు మాఫీ చేశామని, రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేశామని, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ చేసిన అప్పులకు ఆరువేల కోట్లు కాంగ్రెస్ సర్కార్ ఇప్పటికి వడ్డీ కడుతుందని కోమటిరెడ్డి వెంకటరెడ్డి వివరించారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తేదీని జీతాలు ఇస్తున్నామని, ప్రభుత్వ బడ్జెట్‌ను దుబార చేసి హరీష్‌రావు రుణమాఫీపై అర్థంలేని మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు. ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి మాట్లాడుతూ... యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్

– మిగతా3లో..




# కొంగొత్త కొండారెడ్డిపల్లి

## నేడు సొంతూరుకు సీఎం

- శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలకు సిద్ధం
- రూ.50కోట్లతో అభివృద్ధి పనులు
- సీఎం పర్యటనకు ఏర్పాట్లు పూర్తి



సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్, ఎస్పీ, సీఎం భద్రత సిబ్బంది

**వంగూరు, అక్టోబర్ 11 ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి తాను మండల స్థాయి ప్రజా ప్రతినిధి నుంచి రాష్ట్ర స్థాయి ప్రజా ప్రతినిధుడిగా ఏ స్థాయిలో ఉన్న విజయదశమి పర్వదినాన్ని తాను పుట్టి పెరిగిన స్వగ్రామంలో గ్రామస్తుల మధ్య ఆత్మీయులతో కలిసి జమ్మికి వెళ్లి దైవదర్శనం చేసుకొని సొంతూరులో పండుగను నిర్వహించుకోవడం ఆనవాయితీగా కొనసాగుతోంది. మొదటిసారిగా రాష్ట్ర ముఖ్యమంత్రి హోదాలో విజయదశమి పండుగను నిర్వహించుకోవడానికి అధికార హంగు అర్భాటాలతో సొంత గ్రామానికి రానున్నారు. తాను ముఖ్యమంత్రి అయిన సందర్భంగా స్వగ్రామాన్ని అభివృద్ధి పర్చేందుకు రూ.50కోట్లతో వీరజవాన్ యాదయ్య జ్ఞాపకార్థంగా గ్రంథాలయాన్ని, బీసీ కమ్యూనిటీ భవనం, నూతన గ్రామపంచాయతీ భవన్, పశువైద్యశాల, రైతు వేధిక, క్రీడా మైదానంతో పాటు పలు పనులను పూర్తి చేసుకొని ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నాయి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శనివారం ఆయన స్వగ్రామమైన వంగూరు మండలం కొండారెడ్డిపల్లి గ్రామానికి విజయదశమి పర్వదిన వేడుకల్లో పాల్గొనేందుకు హాజరువుతున్నారు. అభివృద్ధి పనులను పూర్తి చేసేందుకు గత నెల రోజుల నుంచి జిల్లా అధికార యంత్రాంగం ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్షా సమావేశాలను నిర్వహించి దసరా పండుగ లోపు అభివృద్ధి పనులన్నింటిని పూర్తి చేస్తే సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేయాలనే సంకల్పంతో అధికార యంత్రాంగం కృషి చేశారు.

**సీఎం పర్యటనలో అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలి**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వగ్రామానికి రానున్న సందర్భంలో అధికా రులు అప్రమత్తంగా ఉండి అన్ని ఏర్పాట్లను నిర్వహించాలని సీఎం భద్రత సిబ్బందితో కలిసి అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవ పనులను కలెక్టర్ బదావత్ సంతోష్ పర్యవేక్షణ నిర్వహించారు. కొండారెడ్డిపల్లి గ్రామంలోని గ్రామ పంచాయతీ భవన్ వద్ద ముఖ్యమంత్రి భద్రత సిబ్బంది, ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, అదనపు కలెక్టర్ దేవా సహాయం అధికారులతో కలిసి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. రోడ్లు, మరమ్మత్తులు, రెడ్ కార్పేట్లు, నిరంతర విద్యుత్, పుష్పాలంకరణ, వైద్య శిబిరాలు, అంబులెన్స్‌లు, షీ టీం మొబైల్, టాయిలెట్స్, పాసుల వంటి ఏర్పాట్లను సంబంధిత శాఖ అధికారులు సమన్వయం చేసుకుంటూ సకాలంలో పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. హెలిప్యాడ్ వద్ద పూర్తి ఏర్పాట్లను కలెక్టర్, ఎస్పీ పర్యవేక్షించారు.






# పండుగలు సంస్కృతికి ప్రతిబింబాలు

■ దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి
■ బతుకమ్మ వేడుకల్లో ఎమ్మెల్యే దంపతులు


బతుకమ్మ ఆడుతున్న ఎమ్మెల్యే దంపతులు

**దేవరకద్ర, అక్టోబరు 11 ప్రభాతవార్త:** పండుగలు సంస్కృతికి ప్రతి బింబాలని దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి అన్నారు. దేవరకద్రలో గురువారం రాత్రి జరిగిన బతుకమ్మ వేడుకల్లో ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి తన సతీమణి కవితతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక ఆంజనేయస్వామి దేవస్థానం వద్ద ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే ప్రసంగించారు. మన సంస్కృతి సంప్రదాయాలను భవిష్యత్ తరానికి అందించడానికి అందరు కృషి చేయాలన్నారు. బతుకమ్మ వేడుకలు తెగులు తనానికి అడ్డం పడతాయన్నారు. ఈ వేడుకలను అందరు సంప్రదాయ రీతిలో నిర్వహించుకోవాలన్నారు. ఈ సందర్భంగా జరిగిన పలు సాంస్కృతిక కార్యక్రమాలలో ఎమ్మెల్యే దంపతులు పాల్గొన్నారు. అలాగే దుర్గామాతకు ఎమ్మెల్యే దంపతులు పూజలు నిర్వహించారు. దేవరకద్రకు వచ్చిన ఎమ్మెల్యే దంపతులకు దుర్గామాత మండపం నిర్వాహకులు, పట్టణ ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. అలాగే వారిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో దుర్గామాత మండపం నిర్వాహకులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# హామీలను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం


సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

**వెల్దండ, అక్టోబర్ 11 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ప్రభుత్వం ఏర్పాటు చేసిన సీఎం రేవంత్‌రెడ్డి హామీలను తుంగ లో తొక్కి విస్మరించారని మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ పేర్కొన్నారు. వెల్దండ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్టీ నాయకులతో కలిసి జైపాల్ యాదవ్ మాట్లాడుతూ అధికారంలోకి రావడానికి అమలు కానీ హామీలను గుప్పించి మహిళలకు ఆర్టీసీ ఉచిత ప్రయాణం తప్ప ఏ ఒక్క పథకం కూడా అమలు కావడం లేదని దుయ్యబట్టారు. ప్రజలకు అరచేతిలోవైకుంఠం చూపించి ఓట్లు దండుకొని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన తర్వాత ప్రజలను, రైతులను నిరుద్యోగులను, మహిళలను సబ్బండ వర్గాల ప్రజలను మోసం చేశారన్నారు. రాష్ట్రంలో శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డి 28 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రారంభించారు కానీ కల్వకుర్తి నియోజకవర్గంలో ఎందుకు ప్రారంభించలేదని ప్రశ్నించారు. నియోజకవర్గానికి కావాల్సిన సదుపాయాలను ప్రభుత్వం వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అంతకు ముందు నియోజకవర్గ ప్రజలకు దసరా పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.

**దుర్గామాత పూజల్లో మాజీ ఎమ్మెల్యే:** దసరా శరన్నవరాత్రోత్సవాలను పురస్కరించుకొని కొట్ర గ్రామంలో ప్రతిష్ఠించిన దుర్గామాత వద్ద మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ పార్టీ నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నియోజకవర్గ ప్రజలతో పాటు రాష్ట్ర ప్రజలందరు సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలన్నారు. నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు భాస్కర్‌రావు, కృష్ణయ్య, జంగయ్య, చల్లా మధుసూదన్‌రెడ్డి, నిరంజన్, శేఖర్ ముదిరాజ్, ప్రభాకర్, ఆనంద్, జంగిలి ఆనంద్, రవి, శ్రీను తదితరులు ఉన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు వరం

-మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి


సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేస్తున్న దృశ్యం

**వెల్దండ, అక్టోబర్ 11 ప్రభాతవార్త:** పేద ప్రజలు అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం అధునాతనమైన వసతులతో కూడిన కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజల పాలిటవరమని మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి అన్నారు. వెల్దండ మండలం గుండాల గ్రామానికి చెందిన కే.లక్ష్మయ్యకు మంజూరైన రూ.43వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, కంటోనిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ పెద్ది రామకృష్ణలతో కలిసి మాజీసర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరప్రధాయినిగా నిలుస్తోందన్నారు. ప్రమాదాల్లో గాయపడ్డ వారు, అనారోగ్యాలతో బాధపడుతున్న వారు కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్సలు చేయించుకొని ఆర్థిక సహాయం కోసం సీఎం రిలీఫ్ ఫండ్‌కు ధరఖాస్తు చేసుకునే అవకాశాన్ని సీఎం కల్పించారన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ వల్ల ఎంతో మంది నిరుపేదలు లబ్ది పొందారని, నిరుపేదలు ఎంతో ధైర్యంగా కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్సలు చేయించుకొని ప్రాణాలతో జీవిస్తున్నారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, బచ్చు దీపక్, ఉప్పు ఆంజనేయులు, ఎర్ర శ్రీను ముదిరాజ్, శ్రీను, రామాచారితో పాటు తదితరులు ఉన్నారు.

# పార్ట్ టైం టీచర్ల సమస్యల పరిష్కారానికి కృషి

■ మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి


ఎమ్మెల్యేకు వినతి పత్రం సమర్పిస్తున్న దృశ్యం

**మక్తల్, అక్టోబరు 11 ప్రభాతవార్త:** గురుకుల పార్ట్ టైం టీచర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. శుక్రవారం ఆయన నివాసంలో గురుకుల పార్ట్ టైం టీచర్లు ఆయనను కలిసి శాలువాతో సత్కరించడంతో పాటు సమస్యలపై వినతి పత్రం అందించారు. గతంలో పార్ట్ టైం టీచర్లను తొలగించినప్పుడు వెంటనే ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, ఎప్పటికప్పుడు పరిష్కరించి తిరిగి ఉద్యోగాలు పొందేందుకు ఎమ్మెల్యే సహకరించారని పార్ట్‌టైం టీచర్లు తెలిపారు. తాజాగా ఉద్యోగ భద్రతతో పాటు వేసవి సెలవుల సమయంలో సైతం జీతం, సమాన పనికి సమాన వేతనం, ఇతర సదుపాయాలు కల్పించాలని పార్ట్‌టైమ్ టీచర్లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, రెండు మూడు రోజుల్లో సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పార్ట్‌టైం టీచర్లు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో నారాయణపేట జిల్లా పార్ట్‌టైం టీచర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వెంకటేష్, వైస్ ప్రెసిడెంట్‌బసవరాజు, సెక్రెటరీ ఆంజనేయులు, విజయ్, శ్రీనివాసులు, రాజు, నవీన్, నరసింహ, గీత, నిర్మలదేవి, పద్మ, ఆంజనేయులు, విజయ్ పాల్గొన్నారు.

# కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ


కళ్యాణలక్ష్మి, షాదీముబబారక్ చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

**ఇటిక్యాల, అక్టోబరు11 ప్రభాతవార్త:** అలంపూర్ చౌరస్తా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం అలంపూర్ నియోజకవర్గంలోని అయిజ, రాజోలి మండలాలకు చెందిన 136 మంది కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ మహిళ లబ్దిదారులకు ఎమ్మెల్యే విజయుడు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయుడు మాట్లాడుతూ కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అయిజ, రాజోలి మండలాలకు చెందిన 136 మందికి 1 కోటి 36 లక్షల 15 వేల 776 రూపాయల చెక్కులను పంపిణీ చేసినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో అయిజ మండల ఇంఛార్జి వావిలాల రంగారెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ సంకాపురం రాముడు, అయిజ మండల మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపిటిసిలు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రెవెన్యూ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# బాలికలు స్వయం సాధికారత సాధించడానికి కృషి చేయాలి

■ అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్



**వనపర్తి ప్రతినిధి అక్టోబర్ 11 ప్రభాత వార్త :** బాలికలు స్వయం సాధికారత సాధించడానికి ధృఢ సంకల్పంతో కృషి చేయాలని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ ఉద్భోదించారు. శుక్రవారం అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వనపర్తి పట్టణంలోని బాలసదన్ లో నిర్వహించిన అంతర్జాతీయ బాలికల దినోత్సవం కార్యక్రమానికి అదనపు కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికలను సమాజంలో సాధికారత సాధిం చడానికి ప్రభుత్వం ద్వారా అన్ని అవకాశాలు కల్పించడం జరుగు తుందన్నారు. చదువులో అయిన ఉద్యోగ విషయంలో అయిన బాలికలను పుష్కలంగా అవకాశాలు ఉన్నాయని, ప్రభుత్వం ద్వారా బస్సులో సైతం ఉచిత ప్రయాణం కల్పించడం జరిగిందన్నారు. బాలికలు ఉన్నత లక్ష్యాలతో చదువుకొని అనుకున్న లక్ష్యా లను సాధించాలని సూచించారు. అందుకు ధృఢ సంకల్పం ఎంతో అవసరం అన్నారు. సాధికారత సాధించేందుకు చదువు ఒక్కటే మార్గమని బాలికలు వారికి కల్పిస్తున్న సహకారాన్ని అంది పుచ్చుకోవాలని సూచించారు. జిల్లా సంక్షేమ అధికారిని లక్ష్మమ్మ, జిల్లా పౌర సంబధాలఅధికారి పి.సీతారం, సి డబ్ల్యూ సి మెంబర్స్ వనజ, విష్ణు, విజయ్, డి.సి.పిఓ రాంబాబు, డిఎంసి భాస్కర్, జెండర్స్ స్పెషలిస్ట్ శ్రీవాణి, సలోమి, ఫైనాన్స్ స్పెషలిస్ట్ సుమ, ప్రమీల, రాజు, పురుషోత్తం, చిల్డ్రన్ హోమ్ సూపర్వైజర్ శ్రీలక్ష్మి, కౌన్సిలర్ సంతోషి, సైదమ్మ, జ్యోతి పాల్గొన్నారు.







# విజయదశమి అంటేనే విజయం

◆ జిల్లా ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు ◆ నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబర్ 11 ప్రభాతవార్త:** దసరా విజయదశమి పండుగ అనగా విజయానికి ప్రతీకగా నిలుస్తోందని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ తెలిపారు. దేవీ శరన్నవ రాత్రోత్సవాలను పురస్కరించుకొని 9 రోజుల పాటు దుర్గామాతను వివిధ అలంకరణలో పూజలు చేసి ఉపవాస దీక్షలు చేస్తారని అనంతరం విజయదశమి రోజున అమ్మవారికి ప్రత్యేక పూజలు చేస్తారని, భక్తి భావాలు విరసిల్లేలా ఈ పండుగ జరుపుకోవడం ఎంతో శుభ పరిణామమన్నారు. జిల్లాలోని ప్రజలందరు దసరా పండుగను ప్రతి ఒక్కరు ఆనందోత్సవాల మధ్యనిర్వహించుకోవాలని, జిల్లా ప్రజలందరికి విజయాలుకలగాలని కలెక్టర్ బదావత్ సంతోష్ ఆకాంక్షించారు.

# షార్ట్ ఫిలిమ్ పోటీలకు ఆహ్వానం

యువత, ఔత్సాహిక ఫొటోగ్రాఫర్లు సద్వినియోగం చేసుకోవాలి : ఎస్పీ డి.జానకి

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబరు11 ప్రభాతవార్త:** శాంతి భద్రతల, సమాజ రక్షణలో తమ ప్రాణాలను సైతం తృణప్రాయంగా పెట్టి, పోరాడి వీరమరణం పొందిన అమర పోలీసుల జ్ఞాపకార్థం ఈనెల 21న జరిగే పోలీస్ ఫ్లాగ్‌డే సందర్భంగా పోలీస్ సంబంధిత అంశం మీద ఫొటోగ్రఫీ, షార్ట్ ఫిలిం తీయడానికి జిల్లాలోఆసక్తి గలయువత ఔత్సాహికఫొటోగ్రాఫర్లు ముందుకు రావాలని జిల్లా ఎస్పీ డి.జానకి తెలిపారు. 1. పోలీసుల త్యాగాలు 2. విధుల్లో కనబరుస్తున్న తెగువ 3. మూఢనమ్మకాలు ఇతర సామాజిక రుగ్మతలు 4. అత్యవసర సమయంలో పోలీసుల స్పందన 5. ప్రకృతి వైపరిత్యాల్లో పోలీసుల సేవ 6. సైబర్ నేరాలు నివారణ 7. ఈవ్‌టీజింగ్ షీటీమ్స్ 8. మత్తు పదార్థాలు వాడకం వల్ల అనర్థాలు. వంటి అంశాలపై తీసిన (3) ఫొటోలు, తక్కువ విడియో (3 నిమిషాలు) గల షార్ట్ ఫిలిమ్స్ తీసి ఈనెల 20న సాయంత్రం వరకు దగ్గరలోని పోలీస్ స్టేషన్‌లో కాని డీఎస్పీ మహబూబ్‌నగర్ కార్యాలయంలో కాని అందజేయాలన్నారు. షార్ట్ ఫిలిం 3 నిమిషాలు నిడివి మించకూడదు. 10 న8 సైజ్ ఫొటోలను, షార్ట్ ఫిలింను సిడిలో లేదా పెన్ డ్రైవ్‌లో పూర్తి వివరాలతో అందజేయాలని సూచించారు. జిల్లా స్థాయిలో ఎంపికైన మూడు షార్ట్ ఫిలింలను స్టేట్ కాంపిటిషన్ గురించి డిజిపి ఆఫీస్ హైదరాబాద్‌కు పంపిస్తామని తెలిపారు.

# దేవరకద్ర ఎమ్మెల్యేకు ఘన సన్మానం

**దేవరకద్ర, అక్టోబరు 11 ప్రభాతవార్త:** దేవరకద్రలోని శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో గురువారం రాత్రి దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డిని స్థానిక ఆర్యవైశ్యులు ఘనంగా సన్మానిం చారు. దేవీ నవరాత్రుల సందర్భంగా ఎమ్మె ల్యే స్థానిక శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానానికి వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యేకు అర్చకుడు హరిశంకర శర్మ అమ్మవారి ప్రసాదాన్ని అందజేసి ఆశీర్వచనం పలికారు. ఈ సందర్భంగా దేవాల యానికి వచ్చిన ఎమ్మెల్యేను స్థానిక ఆర్య వైశ్యులు ఘనంగా సన్మానించారు. వెంకటేశ్వరస్వామి చిత్రప టాన్ని అందజేసి సత్కరించారు. కార్యక్ర మంలో టిపిసిసి ఆర్గనైజింగ్ కార్యదర్శి అరవింద్‌కుమార్‌రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అంజలిరెడ్డిలతో పాటు దేవాలయం ఛైర్మన్ కల్వచెన్నయ్య శెట్టి, జి.చంద్రయ్య శెట్టిలతో పాటు స్థానిక ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా కొనసాగుతున్న నవరాత్రి వేడుకలు

**దేవరకద్ర, అక్టోబరు 11 ప్రభాతవార్త:** దేవరకద్ర, కౌకుంట్ల మండలాల్లో దేవి నవరాత్రి ఉత్సవాలు ఘనం గా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ఆయా దుర్గామాత మండపాల వద్ద భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. నవరాత్రి వేడుకలు 9వ రోజు దేవరకద్రలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మ వారి దేవస్థానంలో అమ్మవారు మహిషాసుర మర్ధిని అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అర్చకుడు హరిశంకరశర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి పలు పూజా కార్యక్రమాలను నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఛైర్మన్ కల్వకన్నయ్యశెట్టి, జి.చంద్రయ్యలతో పాటు స్థానిక ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**లక్ష్మీపల్లిలో:** దేవరకద్ర మండలం లక్ష్మీపల్లిలోని కనకదుర్గాదేవి దేవస్థానంలో దుర్గామాత మహిషాసురమర్ధిని అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి దేవస్థానం నిర్వాహకులు మొసలి ప్రతాప్‌రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో పలు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన జిల్లా కలెక్టర్ దంపతులు

**ఇటిక్యాల, అక్టోబరు 11 ప్రభాతవార్త :** అలంపూర్ పట్టణంలో వెలసిన ఐదవ శక్తిపీఠం జోగులాంబ బాల బ్రహ్మేశ్వరి స్వామి ఆల యంలో దేవి శరన్నవరాత్రుల బ్రహ్మోత్స వాలలో భాగంగా శుక్రవారం జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ బిఎంసంతోష్, ఆయన సతీమణి డా. కె. చేరి జోగులాంబ అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆలయానికి జిల్లా కలెక్టర్‌దంపతులు చేరుకోగా వారికి ఆలయ ఈఓ పురంధర్‌కుమార్, ఆలయ అర్చకులు ఆనంద్‌శర్మ సాదరంగాఆహ్వానం పలికి ఆలయంలోప్రత్యేక పూజలుచేయించారు. ఆశీర్వచన మండపంలో వేద ఆశీర్వచనాలు చేసి శేషవస్త్రాలతో సత్కరించి తీర్థ ప్రసాదాలను ఆలయ అధికారులు అందజేశారు.

# ఉద్యోగం సాధించిన సంగీతను సత్కరించిన మండల గౌడ సంఘం సభ్యులు

**మూసాపేట, అక్టోబరు 11 ప్రభాతవార్త :** గ్రామ పంచాయతీ అనుబంధ గ్రామమైన తాళగడ్డకు చెందిన నాగలక్ష్మి నరసింహులు గౌడ్ దంపతుల కూతురు మాలెల సంగీతగౌడ్ డీఎస్సీలో వెలువడిన ఫలితా లలో జిల్లాస్థాయిలో 85వ ర్యాంకు సాధించి ఎస్జీటిలో ఉపాధ్యాయ పోస్టు సాధించింది. శుక్రవారం మూసాపేట మండల సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ సంఘం ఆధ్వర్యంలో మాలెల సంగీత గౌడ్‌ను మండల గౌడ సంఘం నాయకులు పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో మండల గౌడ సంఘం గౌరవ అధ్యక్షుడు తిరుపతయ్యగౌడ్, అధ్యక్షుడు మాలెల శశిధర్‌గౌడ్, నెదర్‌లాండ్స్ సింగిల్ విండో సీఈఓ భాస్కర్‌గౌడ్, సంఘ నాయకులు విజయ్‌కుమార్‌గౌడ్, చంద్రశేఖర్‌గౌడ్, భాస్కర్‌గౌడ్, రాజేష్‌గౌడ్ ఉన్నారు.

# యువత క్రీడల్లో రాణించాలి

**మక్తల్, అక్టోబరు 11 ప్రభాతవార్త :** మక్తల్ ప్రాంతంలోని యువత క్రీడల్లో విశేషంగా రాణించాలని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి తనయుడు అచ్యుతరామ్ అన్నారు. మక్తల్ మండలంలోని పారేవులలో మండల స్థాయి వాలీబాల్ పోటీలను శుక్రవారం ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ఆశిరెడ్డి, రవిందర్‌రెడ్డి, మణివర్ధన్, వాకిటి అంజి, పరశురాం, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఎంబిబిఎస్ సీటు సాధించిన విద్యార్థులకు సన్మానం

**పెబ్బేరు అక్టోబర్ 11 ప్రభాతవార్త:** పెబ్బేర్ పట్టణ కేంద్రంలో 1995 ఎస్ ఎస్ సి క్లాస్మేట్ క్రాంతి కుమార్ కొడుకు సుమిత్ నాయుడు, ఆనంద్ కూతురు శ్రీజ ఎంబిబిఎస్ సీట్ రావడం జరిగింది. ఈ సందర్భంగా క్లాస్ మెంట్స్, కారుపాకుల వెంకట్ రాములు, వేణు ఆర్ట్స్, రంగారెడ్డి, సత్యానారాయణ రెడ్డి, శ్రీనివాస్ లెక్చరర్, సత్తి రెడ్డి, సత్యం గౌడ్, గంధం రాములు, కథలు, టీచర్ మోహన్, క్రాంతి కుమార్ ఆనందర్ యాదవ్, గ్యాస్ శ్రీనివాస్ శెట్టి, తోడ అంజి.

# జై జవాన్ జై కిసాన్..

## భర్త జవాన్, వ్యవసాయ శాఖలో ఉద్యోగం సాధించిన భార్య

**మాగనూరు, అక్టోబరు 11 ప్రభాతవార్త :** టిజిపిఎస్‌సి నిర్వహించిన రాష్ట్ర వ్యవసాయ శాఖలో నూతనంగా నియమితులైన వ్యవసాయ అధికారులకు ఉద్యోగ నియామక ఉత్తర్వులను ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ఈనెల 6వ తేదీన హైదరాబాద్‌లోని జలసౌధలో అందజేశారు. అందులో నారాయణపేట జిల్లా మాగ నూరు మండలం నేరడుగాందొడ్డి గ్రామానికి చెందిన శశిప్రియా భర్త సోల్జర్ నాగరాజు వ్యవసాయశాఖ అధికారి పరీక్షలో మల్టిజోన్ 2విహెచ్ ఉమెన్స్ కేటగిరిలో మొదటిస్థానం సొంతం చేసుకున్నారు. అలాగే గ్రూప్4కి కూడా ఎంపికయ్యారు. భర్తగత 10 సంవత్సరాల నుండి దేశసేవకై బోర్డర్‌లో విధులు నిర్వర్తిస్తున్నారు. భార్య రైతులకు సేవ చేయడానికి వ్యవసాయ అధికారిగా ఎంపికైంది. బహుశా ఇదేనే మో జై జవాన్ జై కిసాన్ అంటే భర్త జవాన్, భార్య వ్యవసాయ అధికారి.

# ఉద్యోగం సాధించిన యువకుడికి ఘన సన్మానం

**కొత్తకోట అక్టోబర్ 11 ప్రభాతవార్త:** ఈ నెల 9వ తేదీన హైదరాబాదులో సెకండరీ గ్రేడ్ టీచర్‌గాఉపాధ్యాయ ఉద్యోగ నియామక పత్రాన్ని అందుకున్న కొత్తకోట పట్టణానికి చెందిన కొండమ్మ రాములు దంపతుల కుమారుడు నారమన్ నవీన్ కుమార్‌ను జే ఎస్ రాములు ఫౌండేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జె.భక్తరాజు. జెఅమృతరాజు మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవనీయమైనదని విద్యార్థుల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దే ఉపాధ్యాయ వృత్తి అన్ని వృత్తుల కన్నా చాలా గొప్పదని అన్నారు. ఈ సందర్భంగా డీఎస్సీ ఉద్యోగ విజేత నవీన్ కుమార్ ను శాలువతో సన్మానిస్తూ అందరికీ ఆదర్శప్రాయుడైన భారతరాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని అందించారు. స్వచ్ఛంద సంస్థ సభ్యులు సతీష్ రాజు, మహిమ రాజు, కర్ణ కుమార్, లెక్చరర్ సంతోష్ రాజు, జూనియర్ లైన్ మెన్ శేఖర్ పాల్గొన్నారు.

# పిఆర్‌టియు టిఎస్ రాష్ట్ర అసోసియేట్‌గా గాయత్రి రమేష్

**మక్తల్, అక్టోబరు11 ప్రభాతవార్త:** పిఆర్‌టియు టిఎస్‌రాష్ట్ర శాఖ సూచన మేరకు నారాయణపేట జిల్లా నుండి రాష్ట్ర కార్యవర్గఎంపికలో జిల్లా శాఖ సవరణ చేసినట్లు పిఆర్‌టియు టిఎస్ జిల్లా అధ్యక్షులు వై.జనార్ధన్‌రెడ్డి, గౌరవ అధ్యక్షులు తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె వెంకట్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకట నలో తెలిపారు. రాష్ట్రఅసోసియేట్‌గా మక్తల్‌కు చెందిన రమేష్ గాయత్రి పిఎస్‌హెచ్‌ఎం కర్ని నియమించబడ్డారని రాష్ట్ర అసోసియేట్‌గా ఎన్నికైన ఉపాధ్యాయుడికి పిఆర్‌టియుటిఎస్ జిల్లాశాఖ తరపునహృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.



















# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి

## ■ డెంగ్యూ టెస్టుల సంఖ్య పెంచండి : జిల్లా కలెక్టర్ సురభి ఆదర్శ్
















**కొత్తకోట అక్టోబర్ 11 ప్రభాతవార్త :** సీజనల్ వ్యాధుల పట్ల పట్టణ. గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. శుక్రవారం కొత్తకోట మండలం కానాయపల్లి గ్రామంలో ఫ్రైడే డ్రైడే సందర్భంగా జిల్లా కలెక్టర్ గ్రామాన్ని సందర్శించారు. మలేరియా, డెంగీ, టైఫాయిడ్ వంటి జ్వరాలు దరి చేరకుండా ఉండేందుకు ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అలాగే డెంగ్యూ టెస్టులు మరింత పెంచాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. గ్రామంలో ఇటీవల డెంగ్యూ బారిన పడిన వారి ఇంటిని సందర్శించి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం వారి ఆరోగ్య పరిస్థితి మెరుగుపడిందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విష జ్వరాల బారిన పడకుండా ఉండేందుకు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. డ్రమ్ములు లేదా కూలర్లలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. అదేవిధంగా గ్రామంలోని వీధుల్లో పర్యటించి పరిసరాల పరిశుభ్రత గురించి ఆశా వర్కర్లు అవగాహన కల్పిస్తున్న విధానాన్ని పరిశీలించారు. గ్రామంలో ఫీవర్ సర్వేవివరాలను పరిశీలించారు.గ్రామంలో దోమల బెడద తగ్గించేందుకు ఫాగింగ్ చేయాలని పంచాయతి కార్యదర్శికి సూచించారు. అంతకుముందు కొత్తకోటకు మంజూరు అయిన 50 పడకల ఆస్పత్రి కోసం తహశీల్దార్‌తో కలిసి గుంపుగట్టు సమీపంలో స్థల పరిశీలన చేశారు.

**ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సందర్శన:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మందుల కొరత లేకుండా చూసుకోవా లని, అవసరమైన మందుల్ని సీడీఎస్ నుంచి తెప్పించాలని వైద్యాధికారులకు సూచించారు. కొత్తకోట, మదనాపురం మండల కేంద్రాల్లోని ప్రాథమిక ఆరగ్య కేంద్రాలను కలెక్టర్ సందర్శించారు. ఆస్పత్రుల్లో ని ఈడిడి,ఒపి రిజిస్టర్లను పరిశీలించిన అనంతరం ఐపీ, డెలివరీ వార్డులను కలెక్టర్ పరిశీలించారు.ఐపీ వార్డులో చికిత్స పొందుతున్న గర్భిణులకు హిమోగ్లోబిన్ మెరుగుదల కోసం మంచి ఆహారాన్ని తీసుకోవాలని జాగ్రత్తలు చెప్పారు. రోగులకు ఏవిధమైన ఇబ్బందులు తలెత్తకుండా ఆస్పత్రుల్లో అన్ని సౌకర్యాలు ఉన్నాయా అని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. కొత్తకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణుల డెలివరీల వివరాలను అడి గిన కలెక్టర్ మెరుగైన పనితీరు కనబరిచిన సిబ్బందిని అభినందిం చారు.ల్యాబ్‌లో రోగులకు చేస్తున్న పరీక్షల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మదనాపురం మండలంలోని వనపర్తి రోడ్ రైల్వే స్టేషన్‌లో నిర్వహిస్తున్న ఇందిరామహిళా శక్తిక్యాంటీన్‌ను సందర్శించి ఎలా నడుస్తోంది. ఏమైనా ఇబ్బందులుఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.కొత్తకోట తహశీ ల్దార్ వెంకటేశ్వర్లు,మదనాపురం తహశీల్దార్ అబ్రహం, ఎంపీడీఓ ప్రసన్న కుమారి, రవీందర్ బాబు,డిప్యూటీ తహశీల్దార్ శివకుమార్, వైద్య శాఖ ఏఓ సాయినాథ్ రెడ్డి,పీఓపరిమళ,వైద్యాధికారిణిఅసియాబేగంతదితరులుకలెక్టర్‌వెంట ఉన్నారు.

## గిరిజనుల తండాల అభివృద్ధికి కృషి చేస్తాం

### ● ప్రణాళిక బోర్డు ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి

**ఖిల్లాఘణపురం అక్టోబర్ 11 ప్రభాతవార్త :** మండలంలోని ఉన్న అన్ని గిరిజన తండాల అభివృద్ధికి కృషి చేస్తామని రాష్ట్ర ప్రణాళిక బోర్డు ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి అన్నారు. మండల పరిధిలోని కర్ణ తాండ తుల్జా భవాని ఆలయం ఆవరణలో అమ్మవారి వార్షికోత్స వం సందర్భంగా చిన్నారెడ్డి పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని గిరిజన తండాలకు బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేస్తామని తద్వారా గిరిజన తండాలకు చెందిన విద్యార్థులు విద్యాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామన్నారు. మారుమూల ప్రాంతంలో ఉన్న కర్ణ తాండ అందం బండ ఊరంత బక్క తాండ ముందరి తండా అనేక తండాలకు గత ప్రభుత్వంతో పాటు తాము కూడా గతంలో రోడ్డు రవాణా సౌకర్యం కల్పించామని గిరిజన తండాలను అభివృద్ధి చేయడానికి కృష్ణా నాయక్ గత 15 సంవత్సరాలుగా కృషి చేస్తున్నారని ఆయన కొనియాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఒక్కరికి డిజిటల్ రేషన్ కార్డులను అందించడానికి కృషి చేస్తుందని ఈకార్డు ద్వారా ప్రభుత్వం అందించే అనేక సంక్షేమ పథకాలు పొందుతారని ఆయన చెప్పారు. ఇప్పటికే రాష్ట్రంలో బ్యాంకుల ద్వారా రుణాలు తీసుకున్న ప్రతి ఒక్కరికి రుణమాఫీ జరిగిందని రెండు లక్షలకు పైగా ఉన్న వారికి కూడా తొందరలోనే రుణ మాఫీ వర్తించే విధంగా ఏర్పాట్లు చేస్తుందని చెప్పారు.కర్నె తండా ఎత్తిపోతల పథకాన్ని తొందరలోనే పూర్తి చేస్తామని ఈ ఎత్తిపోతల పథకం ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఆహ్వానించి ఆయన చేతుల మీదుగా ప్రారంభోత్స వాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. అనంతరం మండల పరిధిలోని పలు గ్రామాలతోపాటు తండాల నుంచివచ్చితుల్జాభవాని ఆలయం సమీపంలో బతుకమ్మసంబరాలు నిర్వహించిన మహిళలందరికికి ఆయన చేతుల మీదుగా చీరలు పంపిణీ చేయడడం జరిగింది. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాలకు చెందిన ప్రజా ప్రతినిధులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

## మత్స్యకారుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### ■ దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

**చిన్నచింతకుంట,అక్టోబరు11 ప్రభాతవార్త:** మత్స్యకారుల సంక్షేమా నికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పర్దీపురం గ్రామ చెరువు లో ప్రభుత్వం అందించిన ఉచిత చేప పిల్లలను ఎమ్మెల్యే మత్స్యశాఖ జిల్లా ఏడి రాధరోహిణిలతో కలసి 60 వేల చేపపిల్లలను వదిలారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో 306 చెరువుల్లో చేప పిల్లలు వదిలేందుకు ప్రభుత్వం ఉచితంగా చేప పిల్లలను అందిస్తుందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను మత్స్యకారులు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని కోరారు. అన్ని వర్గాల ప్రజల వల్లనే ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని వారి సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్న ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేస్తున్నామన్నారు. వర్షాలు అధికంగా ఉన్నందున చేప పిల్లలనువదలడం ఆలస్యం అయిందని అన్ని చెరువులో చేప పిల్లలను వదలడం అక్టోబర్ నెలలో పూర్తి చేస్తామని ఎడి రాధరోహిణి అన్నారు. అంతకు ముందుపర్దీపురం మత్స్యకారులు మత్స్యశాఖ భవనానికి కంపౌండ్ నిర్మాణానికై వినతి పత్రం సమర్పించారు. వెంటనే ఎమ్మెల్యే జిఎంఆర్ తన నిధుల నుంచి రెండు లక్షలుకంపౌండ్‌కు మంజూరు చేశారు.ఈ కార్యక్రమంలో మత్స్యకార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గంజి ఆంజనేయులు, అప్పంపల్లి, ముచ్చింతలసింగిలవిండో ఛైర్మన్ ఉమామహేశ్వర్‌రెడ్డి, సురెందర్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్‌నాయకులు కథలప్ప,గోవర్ధన్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నరెందర్‌రెడ్డి,ఫిషరీస్ కార్పోరేషన్ ఇంఛార్జి తెలుగువెంకటేష్,వట్టెం శివ కుమార్,ఎస్.వెంకటేష్, మత్స్యసంక్షేమ సంఘంగ్రామఅధ్యక్షుడు కేశవులు, కార్యదర్శిభాస్కర్, ఉపాధ్యక్షులు రత్నయ్య, శివకుమార్, చిన్నమైబు, ఆంజనేయులు,భగవంతు,మత్స్యకారులుపార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వ్యాధులు ప్రబలకుండా ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే

**పెబ్బేరు అక్టోబర్11 ప్రభాతవార్త:** పెబ్బేరు మున్సిపల్ పరిధిలోని 1వ వార్డ్‌లో ఫ్రైడే డ్రైడే కార్యక్రమము సందర్శించిన డిప్యూటీ జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి.శ్రీనివాసులు మాట్లాడుతూ దోమలు పెరగకుండా ఫ్రైడే డ్రైడే గురించి పట్టణ ప్రజలకు వ్యాధులుప్రబలకుండా ఇంటి పరిస రాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి ప్రతి శుక్రవారం రోజు ఇంటి ముందర, ఇంటిపై కప్పున ఉన్న ప్లాస్టిక్ కంటైనర్స్, పగిలి పోయిన కుండలు, పూలకుండిలు, ఎయిర్ కూలర్లు,సిమెంట్ ట్యాంకులలో,పాతటైర్లులో నీళ్లనిలవకుండా చూసుకోవాలని వైద్యసిబ్బందికి పట్టణ ప్రజలకు తెలియజేశారు. కార్యక్రమ ములో మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణశ్రీ,సాయినాథ్, డాక్టర్ హరినాథ్‌రెడ్డి, జిల్లా అసిస్టెంట్ మలేరియా అధికారి కుమార్,సిహెచ్‌ఓ శ్రీనివాస్,హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్, మున్సిపల్ సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పిఆర్‌టియు టిఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా విదుర్‌కుమార్

**మక్తల్ టౌన్,అక్టోబరు 11 ప్రభాతవార్త:**పిఆర్‌టియు టిఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా విదుర్‌కుమార్‌ను ఎన్నిక చేసి నట్లు రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ప్రకటించారు. ఈ మేరకుతన ఎన్నికకు సహకరించిన నారాయణపేట జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు యాదగిరి, జనార్ధన్‌రెడ్డి, పల్లె వెంకట్‌రెడ్డి, గౌరవ అధ్యక్షులుతిరుపతిలకు కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యల పట్ల జిల్లా, రాష్ట్ర శాఖలకు మధ్య వారధిగా పని చేస్తానని చెప్పారు.

# అవకాశాలు అందిపుచ్చుకోవాలి

## ● మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో,అక్టోబరు 11 ప్రభాతవార్త:** వచ్చిన అవకాశాలు అందిపుచ్చుకోవాలని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని సుదర్శన్ కన్వెన్షన్ హాల్‌లో స్టడీ అబ్రాయిడ్ ఫెయిర్ 2.0 పేరుతో జయప్రకాశ్ నారాయణ కాలేజీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విదేశాల్లో చదవాలని ఆసక్తి ఉన్న వారికి ఇది గొప్ప అవకాశమని, బ్యాంకు ద్వారా కూడా లోన్లు వస్తాయని చెప్పారు. వన్ విండో పేరుతో ఆర్గనైజ్ చేస్తున్న వీరి ద్వారా మీరు ఉన్నత చదువులకు విదేశాలకు వెళ్తే ఎలాంటి ఇబ్బందులు ఉండవని ఆయన చెప్పారు. ఇలాంటి కార్యక్రమాలు ఎక్కువగా మెట్రో పాలిటన్ పట్టణాల్లో మాత్రమే జరిగేవని, కానీ గత సంవత్సరం నుంచి మన మహబూబ్‌నగర్‌లో కూడాఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నారని ఆయన చెప్పారు . కార్యక్రమానికి ముఖ్య భూమిక పోషిస్తూ, వివిధ దేశాల్లో ఉన్నగొప్పయూనివర్సిటీ ప్రతినిధులను ఇక్కడకురప్పించి, మహబూ బ్‌నగర్ పిల్లలభవిష్యత్తు కోసం కృషిచేస్తున్న జయప్రకాష్ నారాయణ కళాశాల ఛైర్మన్ కె.ఎస్.రవికుమార్, డైరెక్టర్ రామారావు, వన్‌విండోఎం.విజయ్, హర్షవర్ధన్‌రెడ్డి, పెద్ద విజయ్ కుమార్, జోసెఫ్, డిసిసి ప్రధానకార్యదర్శి సిరాజ్ ఖాద్రి,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్య క్షులులక్ష్మణ్ యాదవ్,వివిధయూనివర్సిటీలప్రతినిధులు పాల్గొన్నారు.

## సమీకృత మార్కెట్ సముదాయ దుకాణాల ఎంపిక పారదర్శకంగా ఉండాలి

### ● వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి అక్టోబర్ 11 ప్రభాతవార్త :** వనపర్తి పాత మార్కెట్ యార్డులో నిర్మించిన సమీకృత మార్కెట్ సముదాయ దుకాణాల ఎంపిక పారదర్శకంగా ఉండాలని ఇందులో ఎలాంటి పొరపాటు జరగకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అధికారులకు సూచించారు. డిప్పు పద్ధతి ద్వారా చేపట్టిన లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమానికి ఎమ్మెల్యే స్థానిక సంస్థల కలెక్టర్ సంచిత్ గంగ్వార్ శుక్రవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సి,ఎస్టీ, బీసీ, పిహెచ్‌సి క్యాటగిరి ప్రకారం ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరాలని ఇందులో ఎలాంటి పొరపాటు జరగకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు. ఎంపికైన లబ్ధిదారుల వివరాలను క్యాటగిరిని వైజ్‌గా ప్రజలందరికీ అందుబాటులో ఉండాలని ఆదేశించారు. వనపర్తి మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్, ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి, మార్కెట్ యార్డ్ జిల్లా అధికారి స్వరంజిత్ సింగ్,టెలికం బోర్డు మెంబర్ శంకర్‌ప్రసాద్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మూడా ఛైర్మన్ లక్ష్మణ్‌యాదవ్ నియామకంపై హర్షం

**దేవరకద్ర,అక్టోబరు 11 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ అర్బన్‌అధారిటి (మూడా) ఛైర్మన్‌గా సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మహబూబ్‌నగర్ కాంగ్రెస్ పార్టీఅధ్యక్షుడు లక్ష్మణ్ మాదవ్ నియామకంపై ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడురాజమూరి శ్రీని వాసులు హర్షం వ్యక్తపరిచారు. దేవరకద్రలో శక్రవారం రాజమూరి శ్రీనివాసులు మాట్లాడారు.ఆయనహయాంలో అభివృద్ధి కొత్తపుంతలు తొక్కుతుందన్నారు.ఓ సినియర్ నాయకుడికి సముచిత స్థానం లబించిందన్నారు.

## దసరా పండుగ దుస్తుల పంపిణీ

**గద్వాల, అక్టోబర్11, ప్రభాతవార్త:** దసరా పండుగను పురస్కరించుకుని హమాలీలకు, స్వీపర్లకు బోనస్, దుస్తులు, ప్రోత్సాహక నగదు అందజేసిన జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ లక్ష్మి నారాయణ శుక్రవారం అదనపు కలెక్టర్ చాంబర్ నందు జిల్లా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.జిల్లాలోని గద్వాల్, అలంపూర్, అయిజ, మనోపాడ్ ఎం.ఎల్.ఎస్ పాయింట్లలో విధులు నిర్వహిస్తున్న హమాలీలకు ఈసంవత్సరం బోనస్ పంపిణీచేయడం జరిగింది. ప్రతి హమాలీకి రూ. 6500 ప్రోత్సాహక నగదు, స్వీట్ బాక్స్ బదులుగా రూ.800 నగదు, రెండు జతల యూనిఫాం బట్టలు, కుట్టు ఖర్చుల కోసం రూ.1300 పంపిణీ చేయడం జరిగింది. అద నంగా స్వీపర్లకు కూడాఇదే విధంగా ప్రోత్సాహకాలు అందించారు. ప్రతి స్వీపర్‌కు రెండు జతల యూనిఫాం బట్టలే, రెండు బ్లౌజుల కుట్టు ఖర్చుల కోసం ప్రతి బ్లౌజుకు రూ.100 చొప్పున నగదు ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో పౌర సరఫరాల జిల్లా మేనేజర్ విమల, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి స్వామి కుమార్, హమాలిలు,సిబ్బంది పాల్గొన్నారు.



















